నర్సింహులు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీనియర్ జర్నలిస్ట్,ఆలేరుకు చెందిన యంబనర్సింహులు సతీమణి ప్రమాదవశాత్తు కాలు విరిగిన సందర్భంగా వారిని , వారి స్వగృహం నందు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ పరామర్శించారు. పలు సూచనలు చేశారు.త్వరగా కోలు కోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మానబోలు మాజీ ఎంపీటీసీ రాంచంద్ర రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 22 మే 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.5°	23.0°
సూర్యాపేట	41.5°	26.8°
యాదాద్రిభువనగిరి	43.3°	26.8°

ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం 25న హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు

- టీవ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎన్నో పోరాటాల ఫలితంగా, త్యాగాల ఫలితంగా గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు పని గ్యారంటీ కోసం, వలసల నివారణ కోసం వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీచట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్రలను తిప్పికొడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణకై ఈనెల 25 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సును అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు.ఆదివారం భువనగిరి మండలపరిధిలోని హన్మాపురం గ్రామంలో ఉపాధిహామీ కార్మికులతో కలిసి సదస్సు జయప్రదం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.భారత రాజ్యాంగం ద్వారా 2005లో నైపుణ్యం లేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో పని కోరిన వారికి ఆ గ్రామ పరిధిలో వందరోజుల పని దినములు పిలిపించి కనీస వేతనం వచ్చేలాగా చట్ట పరమైన హామీ ఇవ్వబడిందని కానీ బిజెపి ప్రభుత్వము రెండోసారి అధికారంలోకి వచ్చిన నుండి 2019లో పార్లమెంటులో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఉపాధి హామీ స్వాసిత కొనసాగింపు ఉండనుందన్నారు.ఈ చట్టాన్ని కొనసాగించాలని ప్రభుత్వం కోరుకోవడం లేదని స్పష్టంగా ప్రకటించాడని తప్పుపడుతూ ఈ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేసిన ఫలితంగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొద్దిగా వెనుకకు తగ్గిందన్నారు.కానీ ప్రతి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ కూలీల సంఖ్య అనుగుణంగా పనులు కల్పించకుండా కొత్త కొత్త జీవోలు తెస్తూ చట్టంలో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, 15 రోజులకు ఒక్కసారి చేసిన పనికి కూలీలకు డబ్బులు చెల్లించకపోవడం, రెండుసార్ల ఫొటో విధానం, కూలీల ఆధార్ కార్డు బ్యాంకు లింకు పెట్టడం, వేసవిలో చేసిన పనికి అదనమైన డబ్బులు ఇవ్వడం లాంటివి అన్నింటిని తగ్గిస్తూ చట్టాన్ని తూట్లు పొడుస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు.ఈ చట్టం వచ్చిన తర్వాత కరోనా పరిస్థితులలో గ్రామీణ ప్రజలకు, నిరుద్యోగులకు ఎంతోగాను ఉపయోగపడిందన్నారు. గ్రామీణ ఆర్థిక పరిస్థితులలో కూడా అనేక మార్పులు వచ్చాయని, ఇలాంటి చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నుండి వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికులు, ప్రజలు కాపాడుకోవాల్సిన కర్తవ్యం మన ముందు ఉందన్నారు.చట్టం రక్షణ కోసం ఈనెల 25న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, జాతీయ కార్యవర్గ సభ్యులు టి.వెంకట్‌రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.గోపాల్, ఆకునూరి మురళి, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు, ఎస్ బాల మల్లేష్, ఎస్.పాల్ దివాకర్, పి.శంకర్ లాంటి అనేకమంది జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, మేధావులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు మోటఎల్లయ్య, ఉపాధికూలీలు గోమారి పద్మ, తుమ్మేటి ఎల్లమ్మ, సోమ అందాలు, జడల మమత, జడల అనసూర్య, బుచ్చాల అందాలు, బుచ్చాల హేమలత, మూడుగుల వరమ్మ, మూడుగుల సుజాత, బండారి ఇందిరా, బండారి గీత పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొండమడుగు నర్సింహ

రూ.2వేల నోట్ల రద్దు తుగ్లక్‌పాలనను తలపిస్తుంది

- శాసనమండలి చైర్మెన్ సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్ర ప్రభుత్వం రూ.2000 నోట్లను రద్దు చేయడం తుగ్లక్ పాలనను తలపిస్తుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గతంలో రూ.వెయ్యి నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం రూ.2 వేలనోట్లను తీసుకొచ్చిందన్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రభుత్వం రూ.2 వేల నోట్లను రద్దు చేసి ఆర్థికవ్యవస్థను కుదేలు చేస్తుందన్నారు.ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయాలు తీసుకోవద్దన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచనతో ప్రజలను ఇబ్బందులు కలగకుండా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుండి గుత్త అమిత్ రెడ్డి పేరు వినిపిస్తుందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు అది పార్టీ నిర్ణయం తీసుకుంటుందని సమాధాన మిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వేణురెడ్డిరాజు, సింగిల్‌విండోచైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన చెవిటి వెంకన్నకు అతని నివాస గృహంలో ఆదివారం కాంగ్రెస్ మండలనాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,నాయకులు కళ్ళెం కృష్ణారెడ్డి, గ్రామఅధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు బండపల్లి సాగర్, కేశవాచారి, జటంగి గణేష్, పసువుల అశోక్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

భార్యను చంపి.. భర్త ఆత్మహత్య

- తల్లిదండ్రులకు దూరమైన ఇద్దరు కుమారులు
- నివాళులర్పించిన ఎంపీపీ, వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



భార్య, భర్తల మధ్య మనస్పర్థలు, కుటుంబ కలహాలతో భార్యను చంపి భర్త మరణించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన ఎక్కుచెర్ల నాగరాజు(40), భార్య సుధారాణి(35) ఇద్దరు పిల్లలతో కలిసి గత కొన్ని సంవత్సరాలుగా హైద్రాబాద్‌లో నివసిస్తున్నాడు. పొలం అమ్మడంతో పాటు అప్పుల బాధలతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. కాగా శుక్రవారం రాత్రి దంపతుల మధ్య గొడవ జరగడంతో నాగరాజు భార్య మీద కోపంతో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం పురుగు మందు తాగి నాగరాజు ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తీసుకొని వచ్చారు. గ్రామానికి చెందిన భార్యాభర్తల మృతితో అనాజీపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తల్లిదండ్రుల మృతితో ఇద్దరు కుమారులు ఒంటరయ్యారు. కాగా మృతదేహాలకు ఎంపీపీ నెమ్మాది భిక్షం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, గ్రామ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి వేర్వేరుగా హాజరై నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పిఎసిఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్లు భైరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, మండల బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు అనంతల శ్రీనివాస్‌గౌడ్, గంగారపు శ్రీనివాస్, లక్కపాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి




నవతెలంగాణ-నల్లగొండ

డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలు ఈనెల 26 నుండి 28 వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 26 నుండి 28 వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే డివైఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలకు డీవైఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు రహీం, జాతీయ కార్యదర్శి భట్టాచార్యతో పాటు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశాలలో దేశవ్యాప్తంగా యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకపోగా మతం పేరిట యువతను రెచ్చగొడుతూ దేశంలో అల్లర్లను ప్రోత్సహిస్తూ తమ పరిపాలనను కార్పొరేట్లకు దాసోహం చేస్తుందని మండిపడ్డారు. ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ యువత, దేశ భవిష్యత్తుని అంధకారంలోకి నెడుతుందని విమర్శించారు. యువతని మతం మత్తులోకి నెట్టి ఓట్లేంచుకొని అధికారంలోకి ఎప్పుడు వస్తాం అన్న భ్రమల్లో ఉన్న బీజేపీకి కర్ణాటకలో జరిగిన ఫలితాలే రేపు దేశవ్యాప్తంగా రానున్నాయన్నారు. అనంతరం కేంద్ర కమిటీ సమావేశం సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మమ్మద్ అక్రమ్, జిల్లా నాయకులు పళ్ళ బిక్షం శ్రీనివాసచారి, గుండాల నరేష్, కార్లపూడి రాము, కార్తీక్, కిరణ్, శ్రావణ్, సంధ్య, శ్రావణి, ప్రశాంతి ,అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సబ్సిడీ స్కీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ సబ్సిడీ స్కీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మారేపల్లి అశోక్ కోరారు. పట్టణంలోని సంక్షేమ సంఘం భవనంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ స్కీమ్‌ల గురించి అవగాహన కల్పించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధినిచ్చే అనేక ప్రభుత్వ పథకాలను గురించి తెలుసుకొని మరో 10 మందికి ఉపాధినిచ్చే పరిశ్రమలను స్థాపించుకోవచ్చని సూచించారు. ఇటువంటి కొత్త స్కీమ్‌లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో పాటు బ్యాంకు లోన్లు, ప్రాజెక్టు రిపోర్టులు, ఉచిత శిక్షణను కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా దళిత గిరిజన బలహీన వర్గాల యువత నిరాశ నిస్పృహాలకులోను కాకుండా కొంత సొంత పెట్టుబడిని ఉపయోగించి ఈ సబ్సిడీ స్కీముల ద్వారా గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, డైరీ ఫార్మ్, కమర్షియల్ వాహనాలు, ఇటుకల తయారీ, ఒంటి పరిశ్రమలు స్థాపించుకోవచ్చని తెలిపారు.షెడ్యూల్ కులముల ఉద్యోగుల సంక్షేమం సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బాబురావు, డేవిడ్, విజయ్, సింగం శ్రీనివాస్, గుడిసె దుర్గాప్రసాద్, అలుగుబెల్లి వెంకటరెడ్డి, ఉపేందర్, దివాకర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

సుందరి భిక్షమయ్య ఏడో వర్థంతి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సుందరి బిక్షమయ్య ఏడో వర్థంతి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ పాల్గొని మాట్లాడారు. దాదాపు 40 సంవత్సరాల గ్రామ సర్పంచిగా కీతవారిగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహనీయుడు సుందరి బిక్షమయ్య అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకయ్య, సత్యనారాయణ, రాఘవయ్య, శ్రీనివాస్, మట్టయ్య, మాణిక్యచారి, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి గుర్తింపు తీసుకురావాలి

- గ్రాండ్ మాస్టర్ ప్రణీత్‌కు సన్మానం
- అభినందన సభలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రీడాపోటీల్లో రాణించి దేశానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. జాతీయ స్థాయి చదరంగంలో (చెస్) గ్రాండ్ మాస్టర్‌గా అవతరించిన మిర్యాలగూడ మండలం అలగడపకు చెందిన ఉప్పుల ప్రణీత్‌కు ఆలగడపలోని జిల్లా పరిషత్ పాటశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి చదరంగంలో గ్రాండ్ మాస్టర్‌గా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాక్స్ చైర్మెన్ వేలిశెట్టి రామకృష్ణ, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-మోత్కూరు

రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ గాంధీనగర్ ఎస్సీకాలనీలో ఆదివారం 5వ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఇంటింటికి వివరించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిశోర్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తున్నందున హ్యాట్రిక్ గెలుపుకు కృషి చేయాలన్నారు. అనంతరం 100 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జికి బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు బండెల శ్రీను, కూరెళ్ల మహేష్, నాయకులు కూరెళ్ల వీరపెద్దులు, సైదులు, రాములు, మెంట నగేష్, పల్లె భిక్షం,నర్సయ్య, యాదగిరి, ప్రవీణ్, ఇంద్రశేఖర్, రమేష్, యాదగిరి, పాపయ్య, శ్రీను, నాగేష్, వెంకటేష్, రమేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్ యుగంధర్‌పై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేట

తుంగతుర్తి నియోజకవర్గంలో అఖిలపక్షం సమావేశానికి హాజరై తిరిగి వెళ్తుండగా తెలంగాణ ఉద్యమకారుడు, అడ్వకేట్ పల్రెపాటి యుగంధర్‌పై ఎమ్మెల్యే గాదరి కిషోర్ గూండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు.ఆదివారం హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ లో యుగంధర్‌ను పరామర్శించి మాట్లాడారు.దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.దీని వెనక ఉన్న ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌ను వెంటనే హత్యానేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్పీ ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని కోరారు.తిరుమలగిరి పోలీసులు దుండగులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శించొద్దన్నారు. నాగర్ కర్నూల్‌లో ఎస్సీలపై దాడి జరిగిన సంఘటనలో కాంగ్రెస్ పక్షాన బంద్ ఇవ్వడం జరిగిందని, ఇక్కడ కూడా అలా చేస్తే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అడ్వకేట్ పల్రెపాటి యుగంధర్‌కు ఫోన్ చేసి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు.యుగంధర్‌కు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఆయన వెంట తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎలిసోజ్ నరేష్,అడ్డగుడూరు మండల నాయకులు కొప్పుల నిరంజన్‌రెడ్డి,ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియం లింగయ్య,మాదిగ నవనిర్మాణ సమితి అధ్యక్షుడు పాల్వాయి నగేష్, బీజేపీ నాయకులు మల్లెపాకసాయిబాబా,ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ సైదులుమాదిగ,బోడసునీల్‌మాదిగ, కందుకూరి శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు పసుల అశోక్‌యాదవ్, కోడి కుమార్‌యాదవ్ తదితరులు వున్నారు.



బీఆర్‌ఎస్ మునిగిపోతున్న పడవ

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్‌ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ప్రస్తుతం ఆ పార్టీ మునిగిపోతున్న పడవని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక 43 వ వార్డులో వార్డు కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు గుంజ శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశ ప్రజలను విభజించి పాలించి లబ్ధిపొందే బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నాయని తెలిపారు.కర్నాటక రాష్ట్రంలో 135 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు వెనుక రాహుల్‌గాంధీ,మల్లికార్జున కార్గే, ప్రియాంక గాంధీల కృషి ఉందన్నారు.బీజేపీ ప్రభుత్వ పాలనలో గ్యాస్‌కు రూ.1200, పెట్రోల్‌కు రూ.110,డీజిల్‌కు రూ.100 పెరిగిందని కనీసం సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు.నిత్యావసర వస్తువులధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు.పట్టణంలో దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆ పార్టీ పాలనలో 10 ఏండ్లలో నియోజకవర్గంలో 20 వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చిస్తే మంత్రి కేవలం 400 ఇండ్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ చేశారన్నారు.నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు డిపాజిట్ కూడా రాదని స్పష్టం చేశారు.అనేకమంది బీఆర్‌ఎస్ నాయకులు తనకు టచ్ లో ఉన్నారని, త్వరలోనే తమ పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఖాయమన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గం నుంచి ఓడించి నాగారాన్ని పంపించడానికి ప్రజల సిద్ధమయ్యారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 43 వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మించి ప్రజలకు అందుబాటులో తెస్తానని హామీ ఇచ్చారు.





పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే స్వర్ణ వేదిక ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘ నాయకులు శిరిడి సాయిబాబా కళ్యాణమండపం కమిటీ ఉపాధ్యక్షుడు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు ఓరుగంటి సందీప్ శాలినిదంపతుల కుమారుడు జగతా ఆదిత్య తేజస్ ప్రథమ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజకీయ పార్టీల ప్రముఖులు బంధువులు పాల్గొని జగతాదిత్య తేజస్సును ఆశీర్వదించారు.



రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గొంగిడి మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిక్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జూకటి వెంకటేశ్ ఆదివారం తెలిపారు. డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నివాసంలో ఆయన్ను వెంకటేశ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు మరిన్ని వివరాలకు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ జూకంటి వెంకటేష్, 8919684514ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కుతాటి అంజన్‌కుమార్, ఎండి ఫయాజ్, మండలరామ్మూర్తి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మోత్కూరు

బీఆర్‌ఎస్‌కేవీ మోత్కూరు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా కొమ్ము లక్ష్మీ, గౌరవాధ్యక్షునిగా మెంట ఎల్లయ్య, ఉపాధ్యక్షురాలుగా డి.లింగమ్మ, ప్రధానకార్యదర్శిగా పందుల యాదగిరి, కార్యదర్శిగా నల్ల అండాలు,రాములుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యుడు గౌడిచెర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.అనంతరం మున్సిపల్ కార్మికులకు రూ.వెయ్యి వేతనం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బీఆర్‌ఎస్‌కేవీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, నాయకులు బందెల శ్రీను, పవన్, భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్లను పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన తిగుళ్ల దేవయ్య ఇల్లు ఆదివారం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఇంటి పైకప్పు లేచి పోయింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తొలగిన పైకప్పును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గాలులకు కూలిన ఇండ్లకు మండల వ్యాప్తంగా సర్వే చేసి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, బాధితులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న వస్తువుల సేకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇండ్లలో పాత వస్తువులను, దుస్తులను 10వ వార్డు కౌన్సిలర్ గుండా పని కుమార్ ఆధ్వర్యంలో వార్డులో ఆదివారం సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను అదేవిధంగా దాచుకోవడం వలన మనకు ఉపయోగం ఉండదని, అవి దానం చేసినట్లయితే పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. పట్నంలోని ప్రతి ఒక్కరు మునిసిపాలిటీ సిబ్బందికి పాత వస్తువులను సమర్పించినట్లయితే అవి పేదలకు పంచి పెడతారని చెప్పారు. ఈ విధంగా మనము పేదలకు సహాయం చేసిన వారవు తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్స్‌పెక్టర్ అశోక్, రాజశేఖర్, ఆర్‌పీ రమణ, విజయ, దుర్గ, సీతారాములు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-చండూర్



నర్సరీ మొక్కలు, మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ బిల్డింగ్, అంగడిపేటలోని స్కూల్ బిల్డింగ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త శనివారం పరిశీలించారు. స్థానిక మార్కెట్ యార్డులో సమీకృత మార్కెట్ స్థలాన్ని, దోబిగాడు, వైకుంఠధామం, పనులను పరిశీలించారు. ఆర్ఆర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ తోకల వెంకన్న, కమిషనర్ ముజాయిద్దీన్, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



వరి ధాన్యంను దిగుమతి త్వరగా దించుకోవాలని మిల్లర్లను జిల్లా పౌరసరఫరాల అధికారి వీ. వెంకటేశ్వర్లు ఆదేశించారు. చిట్యాల పట్టణంలోని ఉదయ్, వరలక్ష్మి, పరమేశ్వరి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర, సిద్దార్థ, వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రతిరోజు 200 నుంచి 800 లారీల తోటి వరి ధాన్యం సెంటర్‌ల నుంచి మిల్లర్లకి ఎగుమతి చేస్తున్నట్టు తెలిపారు. 70934 రైతుల నుంచి 5,42,562 ఎంటీఎస్ వరి ధాన్యమును కొనుగోలు చేశామని, అదేవిధంగా జిల్లాలో వివిధ ఖాళీగా ఉన్న గోదామ్స్ గుర్తించి ధాన్యం నిలువ చేయుటకు మిల్లుల వారికి అప్పజేపినట్టు తెలిపారు. ఆయన వెంట సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి ఉన్నారు.

మట్టిలో.. మాణిక్యాలు..

- నేటి నుండి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు
- ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి
- పాల్గొనున్న 1500కు పైగా క్రీడాకారులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించి మాణిక్యాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడా పోటీలకు నిర్వహిస్తోంది. ఇందుకోసం ఏర్పాట్లను కూడా చేస్తుంది. క్రీడలపై ఆసక్తి ఉండి చదువును మధ్యలోనే ఆపివేసిన వారు సరైన ఆదరణ లేక వెనుకబడుతున్నారు. అలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ 2023 పేరుతో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తోంది. ఈ పోటీలలో 15 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గల యువతి, యువకులు పాల్గొననున్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్ బాల్ పోటీలను మండల స్థాయిలో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలకు అదనంగా స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ (లాంగ్ జంప్, షాట్ పుట్) పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో విజేతలైన టీంలకు జిల్లా స్థాయిలో నేటి నుండి 24 వ తేదీ వరకు క్రీడ పోటీలను నిర్వహించనున్నారు. అయితే జిల్లాస్థాయి క్రీడలను నేడు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

11 క్రీడలతో జిల్లా స్థాయి పోటీలు...

మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొని పోటీపడనున్నారు. జిల్లా స్థాయిలో మండల స్థాయిలో నిర్వహించిన పోటీలకు అదనంగా క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్‌లు ఉన్నాయి.

పాల్గొననున్న 15 వందలకుపైగా క్రీడాకారులు

మండల స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జిల్లా స్థాయిలో నేరుగా పాల్గొనే క్రీడాకారులు సుమారు 15 వందలకు పైగా క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈనెల 24 వరకు నిర్వహించే



జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లు రాష్ట్రస్థాయిలో ఈనెల 28 నుండి 31 వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే 18 క్రీడావిభాగాలలో పాల్గొని పోటీ పడనున్నారు. అయితే జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నారు. జిల్లాస్థాయిలో మెడల్స్, కప్స్, సర్టిఫికెట్లను విజేతలకు అందజేయనున్నారు. రాష్ట్రస్థాయిలో వ్యక్తిగత పోటీలకు ప్రథమ బహుమతి 20 వేల గోల్డ్ మెడల్, ద్వితీయ బహుమతి 15 వేల సిల్వర్ మెడల్, తృతీయ బహుమతి 10వేల కాంస్య బహుమతిని అందజేయనున్నారు. అదే జట్టుకైతే మొదటి బహుమతి లక్ష రూపాయల గోల్డ్ బహుమతి, ద్వితీయ బహుమతిగా 75 వేల సిల్వర్ బహుమతి, తృతీయ బహుమతిగా 50వేల కాంస్య బహుమతిని అందజేస్తారు. వీటితోపాటు క్రీడలలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లను కూడా ఇవ్వనున్నారు. అయితే ఈ సర్టిఫికెట్లు క్రీడాకారులకు భవిష్యత్తులో వివిధ విభాగాలలో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ బాధ్యతలు..

జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఆర్డీఓ జయ చంద్రరెడ్డి, జిల్లా క్రీడల శాఖ అధికారి మక్బుల్ అలీ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు. క్రీడా పోటీలు నిర్వహించే చోట ప్రోటోకాల్, గ్రౌండ్ లెవెలింగ్, టెంట్, పారిశుధ్యం, త్రాగునీరు, వేదిక, సౌండ్, మరుగుదొడ్ల ఏర్పాటు బాధ్యతలను మున్సిపల్ కమిషనర్లకు అప్పగించారు. అదేవిధంగా క్రీడాకారులకు వసతి, హాస్టల్లో బస చేయుటకు ఏర్పాటు చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి బాధ్యతలను అప్పగించారు. క్రీడలు జరిగే చోట 108 వాహనం ఏర్పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని డీఎంహెచ్వోకు సూచించారు. బహుమతులు, ఫ్లెక్సీల ఏర్పాటు, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం బాధ్యతలను జిల్లా క్రీడల శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారికి అప్పగించారు.

ఉదయం, సాయంత్రమే నిర్వహణ

తీవ్ర ఎండల దృష్ట్యా ఉదయం, సాయంత్రమే క్రీడలను నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఉదయం పూట 8 గంటల నుండి 11 గంటల వరకు అనంతరం సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు మాత్రమే క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

దాతలపైనే ఆధారపడ్డ అధికారులు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 క్రీడ పోటీలకు నిధుల కొరత వేధిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి 15 వేల రూపాయలను, జిల్లాకు 75 వేల రూపాయలను కేటాయించినప్పటికీ నేటికీ మంజూరు కాలేదు. నిధుల లేమితో కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దాతలపైనే ఆధారపడ్డ అధికారులు వారి నుండి సేకరించిన నిధులతోనే క్రీడలను నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు.

పగడ్బందీగా ఏర్పాట్లు..
ప్రేమ్‌కరణ్‌రెడ్డి (జెడ్పీ సీఈవో)

జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు పగడ్బందీగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రత్యేకంగా ట్రాన్స్‌పోర్ట్‌ను ఏర్పాటు చేశాం. మండల స్థాయిలో షీల్డ్‌లు ఇప్పించాం. భోజనాలు పెట్టించాం. ప్రత్యేకమైన ట్రాన్స్‌పోర్ట్‌తో బస్సులలో ఉదయం 7 గంటలలోపే క్రీడాకారులు గ్రౌండ్‌కు చేరేలా ఏర్పాట్లు పూర్తి చేశాం.

ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రైస్ మిల్లులకు వచ్చే ఐకెపి ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకొని లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలో ఉన్న సాయి లక్ష్మి, సాయి బాలాజీ, సాయి వెంకటేశ్వర, శ్రీ గణేష్, వంటి రైస్ మిల్లులను పరిశీలించి ధాన్యం దిగుమతుల గురించి మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున మిల్లర్లు ఆలస్యం చేయకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని లారీలను ఐకెపి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ గోపి రామ్, తహసీల్దార్ దేవదాస్, అరుణ, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ హనుమంతు, శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఐకేపీ వీఓఏల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో వేలాది మంది ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం వీఓఏల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమించే ఆలోచన చేయాలని లేని పక్షంలో ఎలాంటి పోరాటాలకైనా ఉద్యోగులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఐకెపి విఓఏ పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏదుల లక్ష్మి, గుడిసె సువర్ణ,వడ్డగాని విజయ, గుడిసె పద్మ,అద్దెల ఉమా, ఉయ్యాల శోభ, సుమలత, వనజ కుమారి, సత్తమ్మ, రాధిక,శ్రీలత,బురుగు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :విఓఏలను తక్షణమే సెర్పు ఉద్యోగులుగా ప్రకటించాలని జిల్లా విఓఏల యూనియన్ అధ్యక్షుడు చిలుముల దుర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మెలో కూర్చొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి.నాయిని లక్ష్మి గౌరవ అధ్యక్షులు తరి బిక్షమయ్య, ధనలక్ష్మి సత్యనారాయణ, రామావత్ బికోజీ, పులిమల రాజేందర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

జననివాసాల మధ్య సెల్‌ఫోన్ టవర్లు

- నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు

నవతెలంగాణ-మాడుగులపల్లి



నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా సెల్ ఫోన్ టవర్లు ఆయా సంస్థల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ గ్రామంలో అంతకుముందు జియో టవర్ ఉన్నప్పటికీ అదే స్థలంలో ఎయిర్టెల్ సంస్థ వారు మరొక నూతన సెల్ ఫోన్ టవర్‌ను నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయమై నవతెలంగాణ ప్రతినిధి ఆదివారం అక్కడ ఉన్న వారిని ఈ సెల్ ఫోన్ టవర్ వల్ల రేడియేషన్ వ్యాపించి చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదంఉంది కదా అని అడగగా వారు ప్రమాదం ఉండొచ్చు, ఉండకపోవచ్చు అనేటువంటి అప నమ్మకమైన మాటలు చెప్పారు. ఇలా జనావాసాల మధ్య కాకుండా ఎక్కడైనా ఊరి బయట టవర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఈ విషయం గురించి మేము ఎవరికీ ఫిర్యాదు చేయాలో కూడా మాకు అర్థం కావట్లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్ ఫోన్ల వాడకం ఎక్కువ కావడం వల్ల నెట్‌వర్క్ సంస్థల వారు ఎక్కడ పడితే అక్కడ టవర్లు ఏర్పాటు చేయడం అనేది సరైంది కాదని, ఊర్లో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని టవర్లు ఏర్పాటు చేస్తే బావుంటుందని గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇకనైనా సదరు అధికారులు స్పందించి ఈ విషయంపై దృష్టిసారించి తగు న్యాయం చేయగలరని ప్రజలు కోరుతున్నారు.

మైచోట కిడ్స్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణ పరిధిలోని మీర్ బాగ్ కాలనీలో మై చోట కిడ్స్ స్కూల్‌ను శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో కిడ్స్ చోట స్కూల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ మారగోని భవాని గణేష్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ కందుల లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సయ్యద్ హాశం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దండంపల్లి సత్తయ్య సలీం, స్కూల్ కరెస్పాండంట్ ఎండీ.అజర్, సయ్యద్ హుస్సేన్, షైక్ హమీద్, అబ్దుల్ భారీ తదితరులు పాల్గొన్నారు.



నేడు మినీ మహానాడు

- హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు మిర్యాలగూడలో పార్లమెంటు స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మినీ మహానాడు జరిగే శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడలో ఈ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మినీ మహానాడుకు కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్గొండ, దేవరకొండ నియోజకవర్గాల నుండి సుమారు 800 నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ మినీ మహానాడుకు టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భక్తిని నరసింహులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వడ్డేనబోయిన శ్రీనివాస్, చిలుక వెంకన్న, రామ్‌రెడ్డి, మున్న వెంకటేశ్వర్లు, సైదులు, గోవిందు, సాయం సైదులు, రాజలింగం, కాశి, మచ్చ సైదులు, చామల వెంకటేశ్వర్లు, రమేష్ నాయక్, రావిరాల నాగేందర్, నసరుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీహాల్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీలో 30 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగ దళితులకు దళిత బంధు పథకం ద్వారా 10 లక్షల వ్యక్తిగత రుణాలు అందిస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో చిట్యాల పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తనను తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నుకొని నకిరేకల్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మా, బందయ్య, కోనేటి కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , మెండే సైదులు, కోనేటి ఎల్లయ్య, చిలువేరు శేఖర్, బొర్రారెడ్డి, షీలా సత్యనారాయణ, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, దాసరి నరసింహ, బొక్క పురుషోత్తం రెడ్డి, జిట్టా చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన వంటకాలు అందించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వినియోగదారులకు నాణ్యమైన వంటకాలను అందించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక సాగర్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన పాంచాలి రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రేంజ్‌లో అన్ని వసతులతో కూడిన పాంచాలి రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రెస్టారెంట్ నిర్వాకులు ప్రజలందరికీ, వినియోగదారులకు నాణ్యతతో కూడిన వంటలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దశ్రునాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, వసుకుల కాశయ్య ,ఎలిమినేటి సాయి, సత్యనారాయణ, నిర్వాహకులు బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్యలు రాజీవ్ గాంధీ విగ్రహానికి, అంత క ముందు రాజీవ్ భవన్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ చేసిన అభివృద్ధి సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో రామలింగయ్య, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తమ్మడపైన అర్జున్, జిల్లా కాంగ్రెస్ జంగల్ సెక్రెటరీ చిలుకూరి బాలు, ఉపాధ్యక్షులు నాగు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు జలంధర్‌రెడ్డి, కొమ్మన నాగలక్ష్మి, గంధం రామకృష్ణ, పొదిలి వెంకన్న, గుంజా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఆరిఫ్, సోమయ్య, బసవయ్యగౌడ్, వెంకటేష్‌గౌడ్, పాతూరు ప్రసాద్, గౌస్, రవీందర్‌రెడ్డి, చాంద్ పాషా, వెంకటకృష్ణ, నాగిరెడ్డి, అవుట శ్రీను, అబ్దుల్లా, శరత్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరోలు ఉపేందర్‌రెడ్డి, ఎండి.యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్ వంటపాక సతీష్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వందిరి సతీష్ పాల్గొన్నారు.

కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో...



రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రులోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, నాయకులు లింగాల వెంకన్న, పొన్నాల రాఘవరెడ్డి, వ్యాస కరుణాకర్ రెడ్డి, బడుగుల చంద్రశేఖర్, ముక్కామల శేఖర్, కొండ అంజమ్మ, కందాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో...

రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, నాయకులు గుణగంటి రాజు గౌడ్ గుండా జలంధర్ రెడ్డి ఏ మహేందర్ రెడ్డి భయ్యా ముత్తయ్య బొంబాయి శ్రీను పులిగిల్ల శంకర్ పాల్గొన్నారు.

కేతపల్లి : భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా కేతపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడు తన చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి అంకితం చేసిన త్యాగశీలి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మైనార్టీ విభాగం ఎండీ.యూసుఫ్, జానీ, కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య గ్రామశాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య, గుండు గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రశాంతంగా పరీక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్ ఇతర పరీక్షల శిక్షణ కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ, గ్రూప్స్, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ నిర్వహించే పరీక్షలకు శిక్షణ కోసం ఉచిత వసతి, శిక్షణ కోసం 5 నెలల ఫౌండేషన్ కోర్సు 2023 బ్యాచ్-1 ఎంపికకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ అధికారి సల్మా బాను పర్యవేక్షించారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న నల్లగొండ, యాదాద్రి జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11గంటల మొదలై మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీ చైతన్య హై స్కూల్, డీవీకే రోడ్డు, నల్లగొండలో ప్రశాంతంగా నిర్వహించినట్టు ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పడిదల నవీన్ కుమార్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 405 మంది దరఖాస్తు చేసుకోగా నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి 369 మంది హాజరయ్యారని, ప్రవేశ పరీక్ష ఆధారంగా 100 మందిని ఎంపిక చేయనున్నట్లు, వారికి జూన్ 1 నుండి శిక్షణ నివ్వనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు మర్రి వెంకటేశం (54) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆ గ్రామంలోని వెంకటేశం నివాసానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఎంపీటీసీ సభ్యులందరూ కలిసి యాభై వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, మర్ల రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి సత్తిరెడ్డి, గోలనుకొండ దశరథ, వడ్డేపల్లి లక్ష్మయ్య, నాయకులు ముద్దసాని వెంకటరమణారెడ్డి, ఉప్పరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

23న ఎంపీ వెంకట్‌రెడ్డి జన్మదినం

- స్వగ్రామం బీ.వెల్లెంల రిజర్వాయర్ కృష్ణమ్మ పాదాల చెంత వేడుకల వేదిక
- ఐదువేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ కాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 60 వ జన్మదిన వేడుకలను ఈ పర్యాయం అట్టహాసంగా నిర్వహించేందుకు మండల పరిధిలోని స్వగ్రామం బీ.వెల్లెంల రిజర్వాయర్ కృష్ణమ్మ పాదాల చెంత వేడుకల వేదిక సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 23 నాటికి వెంకట్‌రెడ్డి 60వ ఏట అడుగు పెడుతున్నారు. స్వగ్రామం బీ.వెల్లెంల రిజర్వాయర్ కృష్ణమ్మ పాదాల చెంత వేడుకల వేదిక రైతు కుటుంబంలో జన్మించి ఒక రైతుగా రైతుల మనోవేదనను అర్థం చేసుకుని బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం, ప్రాజెక్టును రూపకల్పన చేసి ప్రాజెక్టు పూర్తి కోసం అహర్నిశలు కృషిచేసి పూర్తయిన సందర్భాన రైతులతో కలిసి కుటుంబ సభ్యుల మధ్య ఆనందం పంచుకోవాలని లక్ష్యంతో జన్మదిన వేడుకలను చేస్తున్నట్లు ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. దీనికి తోడు వచ్చే 6 నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తన జన్మదిన వేడుకలను అట్టహాసంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 30,000 మంది జనసమీకరణ చేసి వారి సమక్షంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన జన్మదిన కేక్ కట్ చేసేలా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.





ఐదువేల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ

23న హైదరాబాద్ నుంచి నార్కట్‌పల్లి చేరుకున్న అనంతరం సుమారు 5 వేల ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నడుమ రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేస్తున్న వేదిక వద్దకు వెంకట్‌రెడ్డి చేరుకునేలా పార్టీ శ్రేణులు ప్లాన్ చేస్తున్నారు. తన రాజకీయ కలగా తపించే బ్రాహ్మణవెల్లెంల ఉదయసముద్రం ప్రాజెక్టు రిజర్వాయర్ తొలుత సందర్శించి కృష్ణాజలాలకు వెంకట్ రెడ్డి పూజలు చేయనున్నారు. అనంతరం వేదిక వద్ద కేక్ కట్ చేసి సభకు హాజరయ్యే కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వేడుకలకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలంతా హాజరు కానున్నట్లు తెలుస్తుంది. వేసవి దృష్ట్యా సభకు వచ్చే కార్యకర్తలు, అభిమానులు ఇబ్బందులు పడకుండా సభాస్థలి వద్ద పెండెల్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. కోమటిరెడ్డి జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు నిర్వహించి కాంగ్రెస్ కేడర్లో మరింత రాజకీయ ఉత్సాహం నింపాలని ఆయన భావిస్తున్నారు. జన్మదిన వేడుకలు జరిగే ప్రాంతంలో కాంగ్రెస్ నేతలు గుమ్ముల మోహన్‌రెడ్డి, బత్తుల ఊశయ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా వేదిక, సభాస్థలి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.



నిశ్చితార్థ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే గాదరి

తిరుమలగిరి:జనగాం జిల్లా భ్రమరాంబ గార్డెన్స్‌లో ఆదివారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు, తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఇమ్మడి సోమనర్సయ్య కుమారుడు ఇమ్మడి సంతోష్ నిశ్చితార్థ వేడుకలకు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్,మాజీ ఎంపీపీ సతీష్, నాయకులు తిరుమణి యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, నరోత్తంరెడ్డి, సందీప్‌నేత, సామ ఆంజనేయులు, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గౌడసంఘం నూతన అధ్యక్షునిగా యాదగిరి గౌడ్

అర్వపల్లి : మండలంలోని కాసర్లపహాడ్‌లో గౌడసంఘం గ్రామ నూతన అధ్యక్షులుగా బద్దం యాదగిరిగౌడ్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పిట్టల వెంకన్నగౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల వెంకన్నగౌడ్, సహాయకార్యదర్శిగా ఉయ్యాల అంజయ్యగౌడ్ మల్లెబోయిన నర్సయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికను గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిట్టల అంజయ్యగౌడ్, ఉయ్యాల రాముగౌడ్, కొరివిసాయిగౌడ్, ఉయ్యాల రవిగౌడ్,ఉయ్యాలజానిగౌడ్, పిట్టల సుందర్‌గౌడ్,ఉయ్యాల గోవర్ధన్‌గౌడ్,పిట్టల నాగరాజుగౌడ్, కొరివి భిక్షంగౌడ్, కొరివి శ్రవణ్‌గౌడ్, మల్లెబోయిన శ్రీరాములుగౌడ్, ఉయ్యాల సైదులుగౌడ్, ఉయ్యాల లింగయ్య, గౌడ కృష్ణయ్య పాల్గొన్నారు.



ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రతి ఇంట్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు.ఆదివారం మండలంలోని సూర్యానాయక్‌తండాలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్‌లో భాగంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడుగుంత తీయాలనే ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ, ఎంపీఓ గోపి, ఏపీఓ నాగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శి అరవింద్‌నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, మేట్ సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుడు యుగంధర్‌పై దాడి

నవతెలంగాణ-తిరుమలగిరి



సామాజిక ఉద్యమకారుడు అడ్వకేట్ జనగాం జిల్లా అడ్డ గూడూరు మండలం అడ్డగూడూరు గ్రామానికి చెందిన యుగంధర్‌పై తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం గ్రామం సమీపంలో శనివారం కొంతమంది వ్యక్తులు దాడి చేశారు.తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని తిరుమలగిరిలో అఖిలపక్ష ఆధ్వర్యంలో బాలాజీ ఫంక్షన్‌హాల్ జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో పాల్గొని తన గ్రామానికి కారులో వెళు తుండగా కారును వెంబడించి అద్దాలు పగలగొట్టి కొంతమంది వ్యక్తులు అనంతారం గ్రామ సమీపంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.విషయం తెలుసుకున్న పోలీసులు గాయపడ్డ యుగంధర్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.యుగంధర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరారు.



నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

పాలకీడు:అమరజీవి దిద్దకుంట్ల నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో దిద్దకుంట్ల నారాయణరెడ్డి పదవ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, మండల నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నారాయణరెడ్డి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఎర్రజెండా నీడన అనేక పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, తరికొండ వెంకటేశ్వర్లు, మాతంగి ఏసురత్నం, మాజీ సర్పంచ్ అక్కులు, మునగాల వీరారెడ్డి, నందయ్య, గోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, కుటుంబ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గరిడేపల్లి:మోడల్ స్కూల్‌లలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాల కోసం ఈనెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బితరాజు సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఇసిలలో ఒక్కో గ్రూపుకు 40 సీట్లు చొప్పున 160 సీట్లు ఉంటాయని, ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నీరుగార్చిన కేసీఆర్



నవతెలంగాణ-సూర్యాపేట

ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను దశాబ్ద కాలంలోపే ముఖ్యమంత్రి కేసీఆర్ నీరుగార్చారని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి ధర్మార్జున్ విమర్శించారు.జూన్ 4న సూర్యాపేటలో నిర్వహించే తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీ ఏర్పాట్లలో భాగంగా ఆదివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏ ముఖం పెట్టుకొని ఘనంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహిస్తారని కేసీఆర్‌ను ప్రశ్నించారు.క్యాబినెట్ నిండా తెలంగాణ వ్యతిరేకులను పెట్టుకొని తెలంగాణ కాంట్రాక్టులన్నీ సీమాంధ్ర కాంట్రాక్టర్లకు కమీషన్లకు అప్పజెప్పి తెలంగాణ నీళ్లను అటు ఆంధ్రాకు ఇటు మహారాష్ట్రకు అప్పజెప్పి నీళ్ల పండుగ చేసుకుందామని చెప్పడం మరి హాస్యాస్పదమన్నారు.మిషన్ కాకతీయలో, మిషన్ భగీరథలో అవినీతి జరుగలేదని చెబుతారా అని ప్రశ్నించారు.నిధులను దుబారా చేస్తూ తెలంగాణను అప్పులపాలు చేశారని ఆరోపించారు.వ్యవసాయ ఉపకరణాలకు ఇవ్వాల్సిన సబ్సిడీ కానీ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని విమర్శించారు. యువకుల ఉద్యోగ ఆశలపై నీళ్ల జల్లుతో నోటిఫికేషన్లు వేయకుండా వేసిన ఏదో కొద్దిపాటి నోటిఫికేషన్లలో కూడా ప్రశ్నాపత్రాలు అమ్ముకునే నీచమైన స్థితికి దిగజారారని విమర్శించారు.ఈ సమావేశంలో జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్య, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్,కోకన్వీనర్ వీరేశ్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ,ఆత్మకూరుఎస్ మండల అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి,కోఆర్డినేటర్ జాటోత్ శ్రీనునాయక్, చివ్వెంల మండలఅధ్యక్షుడు సుమన్‌నాయక్, పెన్‌పహాడ్ మండల కోఆర్డినేటర్ అంగోత్ సూర్యనారాయణ, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బంధన్‌నాయక్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ వల్కి రాజు, యువజన సమితి నాయకులు యాకుబ్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దిద్దగుంట్ల నారాయణరెడ్డికి జోహార్లు



నేరేడుచర్ల: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, అమరజీవి దిద్దగుంట్ల నారాయణరెడ్డి పదోవర్థంతిని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో నిర్వహించారు.ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరెడ్డి హుజూర్‌నగర్ తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప నాయకులన్నారు.వ్యవసాయ కార్మికసంఘం నాయకుడిగా, రైతుసంఘం నాయకుడిగా ఈ ప్రాంతంలో వారి హక్కుల సాధన కోసం పోరాడారన్నారు.ముఖ్యంగా కృష్ణపట్టె ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన గొప్ప నాయకుడన్నారు.ఎన్ని ఒడుదుడుకులొచ్చినా తన ఆశ యం కోసం చివరి వరకు పార్టీలో ఉండి అనారోగ్యంతో మరణించడం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,పట్టణ కమిటీ సభ్యులు కుంకు తిరుపతయ్య, ఆనిగంటి మీనయ్య, కొండపల్లి వరలక్ష్మీ, ఎడ్ల సైదులు, నీలారామ్మూర్తి, మోషం నర్సింహ,తాడోజు శ్రీను, గుర్రం ఏసు, శ్రీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



దళిత నాయకుడు యుగంధర్‌పై దాడి హేయం

తుంగతుర్తి:దళిత నాయకుడు యుగంధర్‌పై దాడి హేయమైన చర్యని అఖిలపక్ష నాయకులు అన్నారు.ఈ మేరకు యుగంధర్‌పై దాడిని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి అఖిలపక్ష నాయకులతో సమావేశం అనంతరం కారులో ఇంటికి వెళ్తున్న అడ్వకేట్ యుగంధర్‌పై దారి కాచి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అనుచరులు దాడి చేయడం అమానుషమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎమ్మెల్యే దళితులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడై దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు.నియోజకవర్గ అభివృద్ధి మరిచి అధికార దుర్వినియోగంతో స్వలాభం కోసం అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపించారు. ఉస్మానియా ఉద్యమ విద్యార్థి నాయకుడిగా ఉండి, డాక్టరేట్ సాధించిన ప్రజాప్రతినిధి అయిన కిషోర్‌కుమార్‌ను ప్రశ్నిస్తే దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి సూరయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,బీజేపీ మండల అధ్యక్షులు గాజుల మహేందర్, విపక్షాల నాయకులు అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, జటంగి వీరమల్లు ,వీరబోయిన రమేష్ ,ఉప్పుల శ్రీనివాస్, పెద్దబోయిన అజయ్ కుమార్, జోగునూరి దేవరాజ్, జాజుగల్ల ముత్తయ్య,ఎస్ఎస్‌యూఐ నాయకులు కొండ నాగరాజు, కత్తుల నరేష్,కొండగడుపుల శ్రీనివాస్,కందుకూరి శివ, నవీన్, సుధాకర్, పోలెపాక అంజయ్య ,వంగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-తిరుమలగిరి

శనివారం మధ్యాహ్నం అడ్వకేట్ యుగంధర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడి పై ఆదివారం తిరుమలగిరి చౌరస్తా లో బిఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అధ్యక్షతన బిఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిశోర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ విషయం పై రాష్ట్ర అధికార ప్రతినిధి కోంగరి అరుణ క్విన్ మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన వ్యక్తుల పై రౌడీ షీట్ ఓపెన్ చేసి పిడి యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిలం అనితా రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల, రాష్ట్ర కార్యదర్శి బోడ్డు కిరణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్ యాదవ్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు దాశరథ, కోదాడ నియోజకవర్గం ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి దందోలు తీరుపతయ్య , తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు మరియు వివిధ జిల్లా నియోజకవర్గంల బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రేషన్ డీలర్లు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిం చాలని, వారి గౌరవ వేతనం పెంచే విధంగా కృషి చేయాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కరణం పాండయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తన సమస్యలను కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు లింగయ్య, మండల అధ్యక్షుడు మధు, గురువయ్య, నరసింహారావు, కొండల్, జయరాజు, వెంకట్ రెడ్డి, దసురు ఆంజనేయులు, ఎస్‌కే.సైదా, దొంగరి వెంకటేశ్వర్లు, శివారెడ్డి, ధర మూర్తి, లింగారెడ్డి, పోటు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అచ్చిరెడ్డి, రంజిత్, అబ్బాస్, మేఘా నాయక్, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

కొండ పిచ్చయ్య మరణం పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు



కొండ పిచ్చయ్య మరణం పార్టీకి తీరని లోటు అని స్వతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కొండ పిచ్చయ్య (65) మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి ఆయన మాట్లాడారు. పిచ్చయ్య చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ భావాలను పునికి పుచ్చుకున్నాడన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రాగాడ సంతాపాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో కొండ కోటయ్య, దొడ్డ వెంకటయ్య, కస్తూరి సత్యం, సుల్తాన్, వెంకటేశ్వర్లు , సిరాపురపు శీను, జిల్లా శీను, కొండ వెంకయ్య, ఎరగని నాగయ్య, బలేబోయిన రవి, కొండ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అవినీతిపై ఎంక్వయిరీ మొదలుపెట్టాలి

కోదాడరూరల్:దళిత బంధులో జరిగిన అవినీతిపై ఎంక్వయిరీ గుడిబడ గ్రామం నుండి మొదలు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రాజీవ్ గాంధీ 32 వర్థంతి నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 5 నెలల్లో అవినీతి ప్రభుత్వాన్ని తరిమేద్దామని కార్యకర్తలకు అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఓ. శ్రీనివాసరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, జానీ, గ్రామశాఖ అధ్యక్షులు రఫీ, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, కుక్కడపు సైదులు, నాగ శేషగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన రాజీవ్‌గాంధీ



- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఎన్నో సాంకేతిక మార్గాలను అన్వేషించి భారత ప్రజలను సాంకేతిక మార్గంలో నడిపించిన మహానుభావుడని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.ఆదివారం స్థానిక ఈనాడు కార్యాలయం వద్ద జరిగిన రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తాత, తల్లి ప్రధానులు అయినా కూడా పైలెట్‌గా ఉద్యోగ జీవితాన్ని గడిపిన నిరాడంబరుడని కొనియాడారు.తల్లి ఇందిరా మరణించిన తరువాత ప్రధాని పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చిన నాయకుడన్నారు.పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.ప్రపంచ దేశాలలో మన దేశాన్ని అగ్ర దేశంగా తీర్చిదిద్దడానికి, సాంకేతికంగా అభివృద్ధి చెందే విధంగా టెక్నాలజీ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.అలాంటి నాయకుడి పరిపాలన ఫలాలే ఇప్పుడు అనుభవిస్తున్నామని, అలాంటి నాయకున్ని భారతదేశం కోల్పోవటం దేశానికి తీరని లోటన్నారు.జూన్ 2 న టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలలో విద్యార్థులు, యువత అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజాద్‌అలీ,జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగిరెడ్డి మమత సందీప్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా కార్యదర్శులు నాగుల వాసు, అక్కెనపల్లి జానయ్య, చెరుకు రాము, జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాన్‌సింగ్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, మద్దిరాల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న, టౌన్ సోషల్ మీడియాకన్వీనర్ మండలి సంజయ్, నాయకులు రవి నాయక్,జమండ్ల సత్యనారాయణ, నరేందర్‌నాయుడు,కోడి శివ,పసుల అశోక్‌యాదవ్, కోడికుమార్‌యాదవ్, లింగన్న, నిద్ర సంపత్, జెర్రిపోతుల సందీప్,కంచుగట్ల రామ్మూర్తి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండలకేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కళ్ళం కృష్ణారెడ్డి, అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, కేశవాచారి, సామ ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల: మండలకేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నవెంకటరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.యువత ఆయన స్ఫూర్తితో దేశానికి ముందుకు నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి,కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, పీఏసీఎస్ డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాశీంపల్లి వెంకటరెడ్డి, అజయ్, ఖాదర్, జంగిలి వెంకటేశ్వర్లు,మచ్చశ్రీను,నూకల రవీందర్‌రెడ్డి,గజ్జెల కోటేశ్వర్‌రావు, రామకృష్ణ, సోమయ్య, శ్రీను, శ్రీరాములు, వీరబాబు, ఇమాన్యుయల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య,మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు హఫీజ్, నాయకులు జుమ్మిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్:మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దొంగరి సైదులు, వెంకన్న, జనార్ధన్, జానకిరామయ్య, అర్థి కేశవులు, నరేష్, రాథోడ్, పెద్దపోలు వెంకటేశ్వర్లు, బిట్టు వీరయ్య, భాస్కరరావు, ధారావత్ రవీందర్, కత్తి రవీందర్, గోపగాని శ్రీను, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పేరు సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం రంగా థియేటర్ చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాస్, కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, డాక్టర్ వహీద్ ,ఆవుదొడ్డి ధన మూర్తి, సంపెట రవి, ముసుకు శ్రీనివాస్‌రెడ్డి, కాంపాటి శ్రీనివాస్, సైదిబాబు, భాయిజాన్ అలీ, గునుగుంట్ల సాయి ,ముస్తఫా, చిత్తలూరి శివయ్య, రవి నాయక్ ,దావెల్, దాదావలి, గాలి శ్రీను ,శోభన్ ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పార్లమెంటు సభ్యుడు నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ గాంధీ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో తన ప్రాణం ఉన్నంత వరకు దేశ సేవ చేశాడని, భవిష్యత్తు తరాల దృష్టిలో ఉంచుకొని ఐటీ రంగానికి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోన్ రైల్వే మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ , మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు, ఎండి. నిజాముద్దీన్, మంజూరు నాయక్, ఎడవల్లి వీరబాబు, గొట్టేముక్కుల రాము, జక్కుల మల్లయ్య



కౌన్సిలర్లు కారంగుల విజయ, బుల్లెద్దు దనమ్మ, బాచి, మంచి గిరిబాబు, సుంకరి శివరాం యాదవ్, ముసం సత్యనారాయణ, కోల మట్టయ్య, సుదర్శన్, చింతకాయల రాము, ఎస్.జానయ్య అజ్మతుల్లా కే.యోహాన్ , బి. సైదులు తదితరులు పాల్గొన్నారు.



పాలకీడు:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరని మండల ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, సర్పంచ్ మోతిలాల్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, నాయకులు బైరెడ్డి జితేందర్‌రెడ్డి, ఏలాంచేర్వు బాల్‌రెడ్డి, బుర్రి వెంకయ్య, మేకల సత్యం, మీసాల జార్జ్ నాగేష్, శ్రీను, కిషన్, లింగయ్య, అన్వేష్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
సోమవారం 22 మే 2023

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు వరంలాంటిదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు.ఆలేరు పట్టణంలో ఆదివారం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు 4వ వార్డు ద్వారకానగర్‌లో మొరిగాడి అంజయ్యకు రూ.60 వేల విలువైన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేద ప్రజలు ఎంతో భరోసాతో జీవిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజని మధు, కూతాటి అంజన్‌కుమార్, సీస సత్తయ్య, చింతల్‌బస్తి శ్రీశైలం, ఫయాజ్,మొరిగాడి శ్రీశైలం,గట్టు శ్రీను,చిట్టిమిల్ల వెంకటేష్,గుడారపు శ్రీను,జలందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమాసాయిపేటలో ఆదివారం నిర్వహించారు.ఎస్ఎస్‌సీ 1997-98 బ్యాచ్, టెన్త్‌పాస్డ్ అవుట్ అయి 25 ఏండ్లు నిండిన సందర్భంగా సిల్వర్‌జూబ్లీ సెలబ్రేషన్స్, 25 ఏండ్ల తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, మల్లేశం, గోదాదేవి, విజయలక్ష్మి, వసుంధర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

నవతెలంగాణ -చౌటుప్పల్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిమంచుకంటి మల్టీస్పెషల్ డెంటల్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ పట్టణకేంద్రంలో పేద ప్రజలకు లాభాపేక్ష లేకుండా వైద్య సేవలందించాలని సూచించారు.అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేసి హాస్పిటల్‌ను ప్రారంభించిన మంచికంటి వెంకటేష్ మంచికంటి రాజేశ్వరిలను అభినందించారు కార్యక్రమంలో గుత్తా అమిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ వేణురెడ్డి రాజు,వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి,హాస్పిటల్ యాజమాన్యం మంచికంటి భాస్కర్ ప్రమీల,నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ప్రోత్సాహకంగా ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా సీతానగర్‌కు చెందిన తాటికాయల అక్షిత జ్వాల నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి భువనగిరి గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో చదివిన అక్షిత జ్వాల ఇటీవల వెలువడిన పదవతరగతి ఫలితాల్లో 8.5 జీపీఏతో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ప్రోత్సాహకంగా రూ.వెయ్యి ఆర్థికసాయాన్ని బండారి ప్రసాద్ ముదిరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డుకాదు..ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిపోతూ ఉన్నతమైన విద్యను అభ్యసించి తన కుటుంబానికి,దేశానికి వన్నెతెచ్చి మంచి స్థానంలో నిలవాలని సూచనలను ఇచ్చి తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో అక్షిత కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు, సంపత్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వమా..రాక్షస ప్రభుత్వమా?

నవతెలంగాణ-ఆలేరురూరల్

రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వమా..రాక్షస ప్రభుత్వమా అని బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు.ఆదివారం మండలంలోని శారాజీపేట, గొలనుకొండ గ్రామాలలో ఐకేపీకేంద్రాలను ఆయన సందర్శించారు.తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు.మండల వ్యవసాయ అధికారి పద్మజకు ఫోన్ చేసి వివరణ అడగగా ధాన్యం కొనుగోలుకు, తమకు సంబంధం లేదని, విశ్లేషణ వరకే ఉంటుందన్నారు.తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధకు ఫోన్ చేయగా ఆమె మాట్లాడుతూ రైతుల విషయం కాబట్టి చొరవ తీసుకుంటున్నాం కానీ లారీలతోగాని, కొనుగోలు మీద కానీ తమకు సంబంధం లేదని, కాంట్రాక్టర్‌తో మాట్లాడుకోవాలని సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 40 కిలోల ధాన్యానికి గాను 41కిలోల 100 గ్రాముల వరకు తూకం వేస్తున్నారని చెప్పారు.మరో రైతు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద తాగడానికి మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు.గన్నీబ్యాగులు లేవన్నారు.150 మంది రైతుల కు మూడు టార్పాలిన్లు మాత్రమే ఏర్పాటు చేయడంతో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయి దుర్వాసన వస్తుందన్నారు.సుమారు 15 లారీలు ఇప్పటి వరకు లోడ్లు వెళ్ళాయని మరో 15 లారీలు 3000బస్తాలు అలాగే ఉన్నాయన్నారు.లారీలు లేక కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.అనంతరం వట్టిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే ధోరణి అవలంబిస్తే నేషనల్ హైవేను దిగ్బంధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, రైతులు కంతిరవి, కంతికిష్టయ్య యాదగిరి, చిరబోయినసాయిలు, గొలనుకొండ చెందిన రైతు వీరయ్య, మహిళా రైతులు బాలలక్ష్మి, పారుపల్లి విజయ, పుష్ప, పోచయ్య, సులోచన తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 285వ రోజుకు చేరింది.దీక్షకు చల్లూరి చిన్నపోచయ్య, కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కలకుట్లకొమురయ్య, సీసాశ్రీపతి,కటకంనగేష్, కటకంశివ, బల్లనరహరి, కటకంప్రశాంత్, కటకంగణేష్, శ్యామలాభాస్కర్, గణపురం నర్సింహులు ,కుందనపల్లిమైసయ్య, మరబోయినరమేష్, లెల్లెపటిపాపిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీసర్పంచ్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని చిమిర్యాల,శేరిగూడెం, కంకణాలగూడెం,కొత్తగూడెం, గుజ్జ,వావిళ్లపల్లి, అల్లందేవిచెర్వు, చిల్లాపురం గ్రామాల్లో వివిధ లింకురోడ్లను, బీటీ, సీసీరోడ్ల నిర్మాణాలతో పాటు వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కనిపించడంతో పాటు వివిధ కమ్యూనిటి వర్గాలకు భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు. నిరుపేదలకు సొంతిండ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలన్నారు.పెన్షన్లు రాని పేదలకు వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో దొంతగాని పెద్దులు, గుంటోజు శ్రీనివాసాచారి, దొడయాదిరెడ్డి, తుమ్మలనర్సిరెడ్డి, చింతకాయల నర్సింహ, రాచకొండకృష్ణ,కర్థాల భిక్షం,దొంతగాని అమరేందర్,చాడనర్సింహ, బొమ్మగానిశంకరయ్య, దొల జంగయ్య, సుర్వి కిరణ్ ఉన్నారు.

కొండగడవులో రెండోరోజుకు చేరిన ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మించాలని కొప్పుల శ్రీధర్‌రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆదివారం రెండో రోజుకు చేరుకుంది.తొమ్మిదేండ్ల కింద మంత్రి కేటీఆర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా భూగర్భ జలాల పెంపు కోసం బిక్కేరువాగులో చెక్ డ్యాం నిర్మిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడం లేదన్నారు.బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయగా ప్రజా ప్రతినిధులు, అధికారులెవరూ స్పందించకపోవడంతో గ్రామానికి చెందిన కొప్పుల శ్రీధర్‌రెడ్డి శనివారం ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు.విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లాలో వివిధ రంగాల్లో పని చేస్తున్న అతని స్నేహితులు ఆదివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు కాగునీటి అవసరాలకు బిక్కేరు వాగులో చెక్‌డ్యాం నిర్మించాలని శ్రీధర్‌రెడ్డి ఆమరణ దీక్ష చేస్తున్నందున గ్రామస్తులంతా ఆయనకు అండగా నిలబడాలని కోరారు. ప్రభుత్వం స్పందించి చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి స్నేహితులు వీరమల్ల రంజిత్‌కుమార్, అయిత కిరణ్‌కుమార్,రోకుల రాము, లక్ష్మణ్, బండి బలరామకృష్ణ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు ఎర్రవెల్లి యాదయ్య,అంబటి విజయ్‌కుమార్, నోములరమేష్, అంబటి సోమయ్య, తొంట పరుశరాములు,వడ్లకొండ మల్లయ్య కారుపోతుల శ్రీను, లెంకల సత్తయ్య, అంబటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన బిస బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి తీవ్ర గాయాలు కావడంతో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ పరామర్శించడంతో పాటు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధగాని హరి శంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, మండలఅధ్యక్షులు దూసరి రాఘవేంద్ర,నాయకులు భూపతి, రాజు, సుభాష్, వనజ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది యుగంధర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ-భువనగిరి

మోత్కూర్ మండలంలోని సదర్శాపురం చెందిన న్యాయవాది యుగంధర్‌పై దారికాచి చితకబాదిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆలిండియా యునియన్ ఐలూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడి వెంకట్‌రెడ్డి, ఎండి ఇస్మాయిల్ అహ్మద్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై తరచుగా దాడులు జరుగుతున్నాయని, దాడులను అరికట్టాలంటే న్యాయవాదులు రక్షించడం ఒక్కటే మార్గమని రక్షణ చట్టం ఏర్పాటు చేసేందుకు న్యాయవాదులంతా ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా చట్టాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐలూ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడకమోహన్,సహాయ కార్యాదర్శులు సిస శ్రీనివాస్ చింతల రాజశేఖర్‌రెడ్డి, బొల్లెపల్లి కుమార్, కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొన్నారు.



ప్రజలలో ఒకరిగా జీవించిన జనార్దన్

ఆలేరుటౌన్ : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,తెలంగాణ రాష్ట్ర నాయకులు జలగం జనార్ధన్ ప్రజలలో ఒకరుగా జీవించారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ కొనియాడారు.ఆదివారం పట్టణంలో, రైల్వే గేట్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జన్నన్న రెండో వర్ధంతి సందర్భంగా జనార్దన్ చిత్రపటానికి పూలమాలలేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలుకేంద్రాలకు సకాలంలో లారీలు రాకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.తూకం పేరుతో అనేక మోసాలు జరుగుతున్నాయని,మిల్లర్స్,కొంతమంది ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై, ఈ తతంగాన్ని నడుపుతున్నారన్నారు.ప్రభుత్వం ఏ మాత్రం సంబంధం లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడికుమార్, ఏఐ కేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి సుంచుయాకుబ్, చిరబోయిన రాజయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదులశ్రీకాంత్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.సీత, పద్మ, శశిరేఖ, ఎస్.సుంచులక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ, సుదర్శన్, శికిలం వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

25న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఈనెల 25 న జరిగే ఉపాధి పరిరక్షణకై సదస్సు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు కోరారు.ఆలేరు మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 25వ తేదీన ఉపాధి పరిరక్షణకై సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఎన్డీఏ ప్రభుత్వం రెండవసారి అధికారం కొచ్చిన తర్వాత ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రపన్నిందన్నారు.దీనిని వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు.ఎండలు తీవ్రమైందున ఉపాధి పనులను కొలతలు లేకుండా కూలీలకు డబ్బులు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా పొద్దున సాయంత్రం ఫొటో కట్టే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఏదైతే చట్టంలో రూపొందించిన విధంగా కూలీలకు గడ్డపార, మంచినీటికి దూర ప్రాంతాలు వెళితే ప్రదేశాలకు డబ్బులు ఇవ్వాలని ఎండాకాలం అలవెన్స్ ఇవ్వాలని ,200 రోజులు పనులు కల్పించాలని కోరారు.రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.జీవిత బీమా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు బండశ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కొయ్యరమ, గ్యార భాగ్య, జరపుష్ప, పొన్నం లక్ష్మయ్యరైతుసంఘం మండల అధ్యక్షుడు పిక్క గణేష్,కేవీపీఎస్ మండల కార్యదర్శి గ్యార అశోక్, గ్యార భాస్కర్, నిర్మల,కేతావత్, తేజ, గ్యార మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరు టౌన్



అక్రమంగా అరెస్టు చేసి నల్లగొండ జిల్లా జైలుకు రిమాండ్ చేసిన జర్నలిస్టు శంకర్ కుటుంబసభ్యులను సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం టంగుటూరు గ్రామంలోని ఆయన నివాసం వద్ద పరామర్శించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా తన యూట్యూబ్ ఛానల్ ద్వారా బయట ప్రపంచానికి చెప్పడం ద్వారానే శంకర్ పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడం కోసం తమ పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు.శంకర్ విడుదల అయ్యేంతవరకు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మొరిగాడి రమేష్, చెన్నరాజేష్, కాసుల నరేష్, వడేమాన్ విప్లవ్, బోనగిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్: రెండవ విడత గొర్రెల పంపిణీలో గొల్ల కురుమలకు గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ మే 22న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు జిల్లా నలుమూలల నుండి లబ్దిదారులు రావాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ కోరారు.ఆదివారం ఆయన భువనగిరిలో పాత్రికేయులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు,దళితబంధు మాదిరిగానే గొర్రెల సబ్సిడీ మొత్తాన్ని గొల్ల కురుమల బ్యాంకు ఖాతాలో నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. జీఎంపీఎస్ రెండేండ్ల పోరాటాల ఫలితంగానే రెండో విడత గొర్రెల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు.అయితే గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశామన్నారు.అయినా సంఘం డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నందున రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు మహేందర్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు చెడుదీపు అంబాబాయి, సీనియర్ నాయకులు అంకతి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు కాసులభాను, పెంటగోపాల్, నర్సింహులు, కనకయ్య,వేముల దేవేంద్రమ్మ, రాజయ్య, బైకాని నర్సింహ, శంకరయ్య పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32 వర్ధంతి పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని ఆ పార్టీ భవనంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాస్‌ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,సీనియర్ నాయకులు ఎగిడి యాదగిరి, ఎస్సీ సెల్‌స్టేట్‌కన్వీనర్ నీలం వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ జైనువుద్దీన్,సత్యంసెట్,సంగపాక పూర్ణచందర్, యూత్‌కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జూకంటి సంపత్,మండల్



యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, వైస్ ప్రెసిడెంట్ బిసా కిరణ్,రాపోలు విక్రమ్,2 వ వార్డు అధ్యక్షులు బీమాగాణి ప్రభు,మైనారిటీ జిల్లా కార్యదర్శి మాకసూద్,మహిళా మండల్ అధ్యక్షురాలు దీప,బరిగే శ్రీను,టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్, బీమాగాణి సాయి,బాత్తపల్లి మధు, జావీద్, యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: మండలపరిధిలోని టేకులసోమారం గ్రామంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీవర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు నారగోని పాండు, మాజీ ఎంపీటీసీ రేఖలమోహన్, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల మల్లారెడ్డి, చేగూరి మైసయ్య, ఏసురి మల్లేశం, ఐలయ్య, తులసిమొగ్గ గోవర్ధన్, కిషన్, శివ,సైదులు, మురళి,ఫయాజ్, గణేష్, బాలకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో కాంగ్రెస్ కార్యాలయం ముందు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.రాబోయే రోజుల్లో



కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి అందరం కలిసికట్టుగా పని చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బీస్కుంట్ల సత్యనారాయణ,టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, డీసీసీ కార్యదర్శి మజార్,మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రెజహంగీర్, కౌన్సిలర్లు వడిచర్ల కృష్ణయాదవ్, నజీమా, సలావుద్దీన్, కైరంకొండ.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు అంగడి.నాగరాజు,ఎడమ ప్రవీణ్, పిట్టల బాలరాజు, తాడూరి నర్సింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయ దేవేందర్, ఎంఏ ఖయ్యూం,నల్ల నర్సింహ, గుండునర్సింహ, నిమ్మల నాగరాజుగౌడ్, మారగోని శేఖర్‌గౌడ్,ఎర్రవిక్రమ్, విజయ్‌కుమార్, నర్సింహ, రాచకొండ భార్గవ్, నాగరాజు, రవిగౌడ్, లింగారెడ్డి, కోటేశ్వర్, రాజేశ్, శివకుమార్, వెంకటేష్, మహేష్, యాదయ్య పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో సామ లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్‌లో ఆదివారం జరిగిన వనిపాకల ఉపసర్పంచ్ వివాహానికి హాజరైన నకిరేకల్ మాజీ శాసన సభ్యులు ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నాయకులు ఉరుమడ్ల ఎంపీటీసీ పెద్దగోని సత్తయ్య, సుంకరి యాదగిరి ,చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, ఏనుగు రఘుమారెడ్డి ,ఏదుల పూరి కృష్ణ ,బట్టు ఐలేష్ ,ఏర్పుల పరమేష్, కొల్లోజు శ్రీనివాస్, సల్ల రాజు, కొసనం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కల్యాణ కానుక పంపిణీ

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని రావులపెంట గ్రామంలొ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్‌రెడ్డి చెపట్టిన శ్రీరామ కల్యాణ కానుక ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామంలో వివాహం చేసుకునే ప్రతి ఒక్కరికి పది వేల రూపాయల విలువైన సామాగ్రి అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యబోయిన వెంకన్న ఈదమ్మ దంపతుల కుమార్తెకు, ఒక్క అమ్మయ్య లింగమ్మ దంపతుల కుమార్తె వివాహములకు కుటుంబానికి శ్రీరామ కల్యాణ కానుక అందచేశారు. ఈ కార్యక్రములో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్న నాగిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, ఉపసర్పంచి తరి సైదులు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-చందంపేట

నేరడుగొమ్ము మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన ముడవత్ పాడ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం నేరడుగొమ్ము మండలం కేతేపల్లి గ్రామంలో పాడ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ కేతవత్ బాలు, పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,స్థానిక సర్పంచ్ రాజు,వంకూనవత్ బిక్కు,దేపావత్ నరేందర్,ముక్కమల్ల సాయన్న,బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్య కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-చింతపల్లి

ఆదివారం చింతపల్లి మండలంలోని 16వ వార్షికోత్సవ సందర్భంగా సాయి సన్నిధిలో ఘనంగా దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయమే భక్తులతో సాయిసన్నిధికి కిటకిటలాడింది. దివ్య కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నీరాజనం మంత్ర పుష్పం తీర్థప్రసాద వితరణ దత్తాత్రేయ, సరస్వతీ దేవత మూల మంత్ర శతకల, వాహన నిత్య బలిహరణ, రాజోపచారాలు ,మహా మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య కోశాధికారి ఊరే కృష్ణయ్య కార్యవర్గ సభ్యులు కుంభం పుల్లారెడ్డి శ్రీనివాస్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ-మర్రిగూడ

మాదిగలను దుర్భాషలాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాదిగలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎంఎస్‌పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి కొరిమి స్వామి మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మర్రిగూడ మండల ఇన్‌చార్జి జిల్లా తిరుమలేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార మదంతో ఎమ్మెల్యే కిషోర్ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మాదిగలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్, ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జీడిమెట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని వినతి

తిరుమలగిరి : న్యాయవాది యుగంధర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కి వినతిపత్రం ఇస్తున్న అఖిల పక్ష నాయకులు టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరు సోమన్న,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సైదులు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్‌మాదిగ, బీఎస్పీ మండలఅధ్యక్షులు మల్లెపాక కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, కందుకూరు శ్రీను, పేరాల వీరేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలతో గద్దెనెక్కాయి'

చిలుకూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలతో గద్దెనెక్కాయని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ అన్నారు. ఆదివారం మండలంలోని జరిపోతులగూడెం గ్రామంలో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై నేటి యువత ఉద్యమించాలన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అనంతరం వాటిని యావమార్చటం సరికాదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వజ్రపు శ్యామ్ ఉపాధ్యక్షులుగా రెడపంగు మహేష్, కొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా ముసుకుల శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శిగా రెమిడీయాల శశి, కోశాధికారిగా గిరకల శ్రవణ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు, సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్త్య దేవేందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి



దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్, విడిఆర్ వ్యవస్థాపకులు వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలను దేవేందరన్న యువసేన ఆధ్వర్యంలో ఆదివారం చింతపల్లి మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందరన్న యువసేన నాయకులు చింతకుంట్ల రాకేష్ పలువురు యువకులు మాట్లాడారు. దేవేందర్ నాయక్ ప్రజలకు సాయ, సహకారాలు చేస్తూ నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందుతూన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల రాకేష్, మైనారిటీ నాయకులు అజార్, ఫయాజ్, షబ్బీర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర జగన్, వెంకటయ్య ఆవుల రమేష్, ఆవుల ప్రభాకర్, మునగాల అశోక్‌చారి, కోన్‌రెడ్డి సోమలింగం, అనిల్, నరేష్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : వీడీఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో దేవేందరన్న యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కుంభం వెంకటయ్య, గంట వెంకటయ్య సిపతి రమేష్, యువసేన నాయకులు మదుగౌడ్, నారమోని మహేష్, కాగుల రవి, దోటి అనిల్, టోని యాదవ్, శఖిల్, రామస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉంటా'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆపదలో ఉన్న పేద ప్రజలందరికీ అండగా ఉండి తమ వంతు సాయంగా కృషి చేస్తానని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం ఎంపీపీ భర్త దూదిపాల శ్రీధర్‌రెడ్డి 54వ జన్మ దిన వేడుకల సందర్భంగా ఆయన కార్యాలయం నందు అభిమానులు ఏర్పాటు చేసిన బర్త్ డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమంతసాయంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పట్టణంలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా వందల మంది అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీపీ దంపతులకు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులందరికీ ఎంపీపీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి వేమన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్ జగన్ నాయక్, ఎంపిటిసి ఆర్ రాణి రాజు, సుమలత భాస్కర్, సర్పంచులు ఇస్లావత్ రాకేష్ నాయక్, కొర్ర లచ్చి రామ్ నాయక్ ఇస్లావత్ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, బక్కలయ్య సుధాకర్ ఖదీర్, సేవ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు శివన్నగూడ రిజర్వాయర్‌లో ఇంటి స్థలాలు కోల్పోయిన చర్లగూడెం గ్రామానికి సంబంధించిన 234 మంది నిర్వాసితులకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, నిర్వాసితులు, పత్రిక విలేకరులు హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-చందంపేట

నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి సంఘటన ఆదివారం జరిగింది. ఆవు యజమాని రైతు చిమ్మట నాగమ్మ ఆవు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజువారీగా మేత కోసం వెళ్లగా గ్రామంలోని ట్రాన్సపార్మర్ స్తంభం విద్యుత్ షాక్ గురై మృతి చెంది ఉంది. యజమాని కుటుంబ సభ్యులు విత్తనాలు వేసుకొనే సమయంలో ఆవు మృతి చెందడంతో వ్యవసాయం చేసుకోవడానికి ఇబ్బంది అవుతుందని, విద్యుత్‌శాఖ అధికారులు న్యాయం చేయాలనీ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌పై అఖిలపక్షం పేరుతో కొంతమంది రాజకీయ నిరుద్యోగులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని, వారి అనుచిత వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కందుకూరు ప్రవీణ్ అన్నారు.ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ఫత్తేపురం సరిత, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కందుకూరిబాబు, ఎర్ర శీను, కందుకూరి సోమేశ్వర్, కందుకూరి రమేష్, బోండ్ల జగన్, ఫత్తేపురం త్రిశూల్, ఎర్ర గణేష్, పొట్టిపాక నాగరాజు, పల్లీల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో శనివారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆదివారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిటి తారక రామన్, కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జిలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్లను పరిశీలిన

మర్రిగూడ మండలం ఇందుర్తి, మేటి చందాపురం, కొట్టాల గ్రామాలలో శనివారం కురిసిన అకాల వర్షానికి ధ్వంసమైన ఇండ్లను తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించి వివరాల నమోదు చేసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరఫున సహాయం అందేటట్టు చూస్తానన్నారు. ఈ సందర్భంగా బాధితులు కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణమే తమని ఆర్థికంగా ఆదుకోవాలని తాసిల్దార్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపి తారకరామన్, ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్, రాజు, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని మేటి చందాపురం గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షానికి ఇండ్లు పూర్తిగా ధ్వంసమై రోడ్డున పడ్డ బాధిత కుటుంబాలకు ఆదివారం ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందే విధంగా ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ జనసమితి పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో లక్ష్మణ్‌నాయక్‌తండాలో తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుమన్‌నాయక్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, పోరాటాల వలన సాధించుకున్న తెలంగాణలో ప్రజలను మోసగిస్తున్న విసుగెత్తి నేడు తెలంగాణ బచావో అంటూ నినదిస్తున్నారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మనమే కాపాడుకోవాలని ఉద్యమ ఆకాంక్షలతో ఏర్పడిన పార్టీ తెలంగాణ జన సమితి జూన్ 4 నజరిగే పార్టీ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.సూర్యాపేట లో మంత్రి జగదీశ్‌రెడ్డిని గద్దె దించి తెలంగాణ ఉద్యమకారుడు ధర్మార్జున్‌ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడ్ మల్సూర్, విద్యార్థి జన సమితి మండల అధ్యక్షుడు బానోత్ మల్సూర్, రాహుల్, శేషు, నవీన్, సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 వరంగల్లో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికలలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆయన ఎన్నిక పట్ల కంపెనీ అధ్యక్షులు సురేష్, బి.నాగేశ్వర్‌రావు,ఐలయ్య, జిల్లా అధ్యక్షులు కుసంగి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి బి.జాషువా. జిల్లా కోశాధికారి నర్సింగ్‌రావు,డివిజన్ కార్యదర్శి ఇంజ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ అభినందనలు తెలిపారు.

బహుజన సమాజ్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం చిన్తపల్లి గ్రామనికి చెందిన వల్కి సుధాకర్ బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఆదివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంల బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడిమల్ల వేంకటేశ సమక్షంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని మండల బాధ్యత తీసుకున్నారు. గతంలో సుధాకర్ బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్యనారాయణ, రాజు, పెద్దవూర మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

పెద్దవూర : మండల పరిధిలోని నయనవానికుంట తండాకు చెందిన రమావత్ జీనీ(90) ఆదివారం మృతి చెందారు. పేద కుటుంబ కావడంతో చివరి చూపుకు అక్కడికి వచ్చిన బంధువులకు ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, నాగార్జున సాగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి తన ఫౌండేషన్ ద్వారా దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండ బూత్ అధ్యక్షుడు రమావత్ సుమన్, కార్యదర్శి రమావత్ శ్రీను, యూత్ లీడర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.